# "కన్నె పాటలు"

- శ్రీ రాయప్రోలు సుబ్బారావు

## చెమ్మచెక్క

చెమ్మచెక్క ఆడుదాము
నిమ్మచెట్టు నీడలందు
చక్కనీ సావాస కత్తెల
పిలిచిరారే వేగిరముగా
చెమ్మచెక్క ఆడుదాము

గాజులాడ గలగలమని
పరికిణీలు పిరిసి తిరుగ
వ్రేళ్ళు వ్రేళ్ళు పెలితిబోక
అచ్చువేసి నట్లు కలియ
చెమ్మచెక్క ఆడుదాము

మొగము మొగము ముచ్చటాడ
కనులు కనులు కవుగిలింప
మెడమలెత్తి - మెడలు సాచి
అంద మంద మతికినట్లు
చెమ్మచెక్క ఆడుదాము